www.nagaranijam.com PRGI/RNI NO: APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN TV TELANGANA నగర నిజం

సంపుటి : 13 | సంచిక : 260 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 9 మంగళవారం, డిసెంబర్ 2025 | పేజీలు : 4+ | ₹ 3

Volume : 13 | Issue : 260 | Rangareddy | Editor : Yela.Purushotham | 9 Tuesday , December 2025 | Pages : 4 + | Price : 3/-

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## గ్రామపంచాయతీ ఎన్నికలను నిస్పక్షపాతంగా, ప్రశాంతంగా నిర్వహించాలి

- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలి
- ఎన్నికలలో ఇబ్బందులు కలిగించే వారిని బైండోవర్ చేయాలి
- చెక్ పోస్టు పకడ్బందీగా నిర్వహించాలి, మద్యం అక్రమ రవాణాను అడ్డుకోవాలి.
- విలేజ్ పోలీస్ ఆఫీసర్ ద్వారా సమాచార వ్యవస్థను పటిష్టం చేపట్టాలి
- వనపర్తి జిల్లా ఎస్పీ పోలీసు అధికారులతో జోగులాంబ జోన్ - 7 డిఐజి సమీక్ష
- జోగులాంబ జోన్-7 డిఐజి ఎల్ ఎస్, చౌహాన్ ఐపీఎస్.



**వనపర్తి జిల్లా నగర నిజం డిసెంబర్-08(ప్రతినిధి ఎర్రమన్న బాలరాజు)** తెలంగాణ స్థానిక ఎన్నికలు మూడు విడుతలుగా జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా సోమవారం నాడు వనపర్తి జిల్లాఎస్పీ, ఏ ఆర్ అదనపు ఎస్పీ, డిఎస్పీలు, సీఐలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లలతో జోగులంబ జోన్ డిఐజి కార్యాలయంలో డీఐజీ ఎల్ఎస్, చౌహాన్ ఐపీఎస్. సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర డిఐజి మాట్లాడుతూ.. ప్రజలకు ప్రశాంతమైన వాతావరణంలో, నిష్పక్షపాతంగా ఎన్నికల నియమాలని కచ్చితంగా అమలు చేయాలని జిల్లా సరిహద్దుతో ఉన్న నేపథ్యంలో అక్రమ రవాణా జరగకుండా చెక్పోస్ట్ ద్వారా అడ్డుకోవాలని తెలిపారు. శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా సమస్యాత్మక ప్రాంతాల నందు ఎక్కువ పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేసి పర్యవేక్షించాలన్నారు. ఎన్నికల విధులలో సాయిద సిబ్బందిని సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. ఎన్నికలలో సమస్యలను స ృష్టించే వారిని బైండోవర్ చేస్తూ ఉండాలి అన్నారు, ప్రజలలో నమ్మకం పెంచేందుకు మరియు ప్రజలు నిరభయంగా ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తూ ప్రజలలో పోలీసులు పట్ల ధైర్యం నింపాలన్నారు. సున్నితమైన ప్రాంతాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తూ ప్రజలలో పోలీసులు పట్ల నమ్మక పెంచాలని తెలిపారు. జిల్లావ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు చేయాలని తెలిపారు. గ్రామాలను సందర్శిస్తూ ఎన్నికలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అలాంటి ఆవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా పర్యవేక్షించాలి అని తెలిపారు. ఎన్నికల పూర్తయిన సందరరేగా విజయోత్సవ ర్యాలీలు జరగకుండా పర్యవేక్షించాలి అన్నారు. విలేజ్ పోలీస్ అధికారులు గ్రామాలను సందర్శిస్తూ సమాచార వ్యవస్థను పటిష్టం చేయాలన్నారు. విడిసి ఆలాగడాలను అరికట్టాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణ సమయంలో ఇలాంటి శాంతిభద్రతల సమస్యలు సమస్యలు తలెత్తకుండా రూట్ మొబైల్ లను ఏర్పాటు చేయాలన్నారు. సరిహద్దు చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి, మద్యం అక్రమ రవాణాలను అడ్డుకోవాలన్నారు. గ్రామాలలో ఎన్నికలు నిర్వహించకుండా వేలం పాటలు వేసే వారిపై చర్యలు చేపట్టాలన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల ఎక్కువ సిబ్బందిని కేటాయించాలని తెలిపారు. ఎన్నికలలో ఇబ్బందులు కలిగించే వారిని బైండోవర్ చేస్తూ కట్టడం చేయాలన్నారు. నెట్వర్క్ లేని సందర్భంలో విహెచ్ఎఫ్ సెట్ ద్వారా కమ్యూనికేషన్ వ్యవస్థను నిర్మించాలని తెలిపారు. పోలీస్‌స్టేషన్ల వారిగా సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకుని గ్రామాలలో జరుగుతున్న విషయాలను తెలుసుకోవాలని తెలిపారు. ఎన్నికలు జరుగుతున్న సందరరేలో పెట్రోలింగ్ చేస్తూ ఉండాలని తెలిపారు. పోలీసు సిబ్బంది ప్రత్యక్ష పరీక్ష రాజకీయాలకు దూరంగా ఉండాలని, ఎన్నికలు ప్రభావితం చేసేలా ఎలాంటి చర్యలు చేపట్టకూడదు అని తెలిపారు. ప్రతీ ఒక్కరూ వారి ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు, భయ బ్రాంతులకు లోనుకాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు సద్వినియోగం చేసుకునే వాతావరణాన్ని కల్పించడం పోలీసుశాఖ ప్రధాన బాధ్యతని అన్నారు. ఈ సమావేశంలో వనపర్తి జిల్లా ఎస్పీ, సునిత రెడ్డి, ఐపీఎస్ , ఏ ఆర్ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వరరావు, డిసిఆర్బి డిఎస్పి, బాలాజీ నాయక్ వనపర్తి సిఐ, క ృష?య్య, కొత్తకోట సిఐ, రాంబాబు, ఆత్మకూరుసీఐ, శివకుమార్ జిల్లా పోలీసు అధికారులు సిఐలు పాల్గొన్నారు.

## మదనపల్లిలో బీజేపీ జెండా ఎగరేస్తాం

- పండల లత ఆంజనేయులు గౌడ్
- మదనపల్లిలో భారీ ఊరేగింపుతో ఎన్నికల ప్రచారం నిర్వహించిన బీజేపీ మద్దతు దారు సర్పంచ్ అభ్యర్థి లతా ఆంజనేయులు గౌడ్



**రాజేంద్రనగర్,డిసెంబర్ 8 (నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని మదనపల్లి పంచాయతీ ఎన్నికల్లో భారీ విజయం సాధించి బీజేపీ జెండాను ఎగరేస్తామని ఆ పార్టీ మద్దతు దారు సర్పంచ్ అభ్యర్థి పండల లత ఆంజనేయులు గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. ఈసారి పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపిస్తారని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. శంషాబాద్ మండలంలోని మదనపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవి కోసం ఆ పార్టీ నేత మాజీ ఉపసర్పంచ్ పండల ఆంజనేయులు గౌడ్ లత ను ఎన్నికల బరిలో నిలిపారు. ఈ నేపథ్యంలో సోమవారం నాడు భర్త ఆంజనేయులు గౌడ్ తో పాటు గ్రామస్తులు, గిరిజన మహిళలతో జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు పండల లత ఆంజనేయులు గౌడ్. ఈ సందర్భంగా మాట్లాడిన లత ఆంజనేయులు గౌడ్... ఈసారి గ్రామపంచాయతీ ఎన్నికల్లో బ్యాటు గుర్తుకు ఓటు వేసి తనను సర్పంచ్ గా ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు. గతంలో మాజీ ఉపసర్పంచ్ గా మదనపల్లి సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేసినట్లు చెప్పారు. గ్రామంలో ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించడానికి క ృషి చేసినట్లు లతా ఆంజనేయులు గౌడ్ వివరించారు. ఈసారి పంచాయతీ ఎన్నికల్లో తనను సర్పంచ్‌గా గెలిపిస్తే మదనపల్లి రూపురేఖలు మార్చేస్తానని ఆమె ప్రజలకు భరోసా ఇచ్చారు. మదనపల్లి గ్రామ సమగ్ర అభివ ృద్ధి తన ధ్యేయమని లతా ఆంజనేయులు గౌడ్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో డిసెంబర్ 11వ తేదీన జరగనున్న పంచాయతీ ఎన్నికల్లో బ్యాటు గుర్తుపై ఓటు వేసి సర్పంచ్ గా తనకు సేవ చేసే అవకాశాన్ని కల్పించాలని ఆమె ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ సందరరేగా ఎన్నికల ప్రచారంలో భాగంగా సర్పంచ్ అభ్యర్థి లతా ఆంజనేయులు గౌడ్ గిరిజన మహిళలతో కలిసి ఉత్సాహంగా డాన్స్ చేశారు.



## ‘1‘ వ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతా

- రాజకీయాలకు అతీతంగా అభివృద్ధికి కృషి
- వార్డు మెంబర్ అభ్యర్థి ఇటికాల దివ్య: గోవర్ధన్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 8 ( నగరనిజం ) :** ఐదేళ్ల కాలంలో 1 వ వార్డును అన్ని విధాలా అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతానని 1వ వార్డు మెంబర్ అభ్యర్థి ఇటికాల దివ్య – గోవర్ధన్ రెడ్డి అన్నారు. మంచాల మండలం రంగాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో గ్రామపంచాయతీ ఎన్నికల్లో 1వ వార్డు మెంబర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం వారు ఒక ప్రకటనలో మాట్లాడుతూ... తనను ఆశీర్వదించి.. గెలిపిస్తే వార్డును అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని తెలిపారు. వార్డులో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ, త్రాగునీరు, వీధిలైట్లు తదితర సమస్యలనూ పరిష్కరించేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారంతో పాటు అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తానన్నారు. వార్డులో రాజకీయాలకు అతీతంగా అభివృద్ధిలో ముందుకు పోతానన్నారు. 1వ వార్డు అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా అడుగులు వేస్తానని తెలిపారు. వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. గ్రామంలో 1వ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు శాయ,శక్తులా కృషి చేస్తానని స్పష్టం చేశారు. స్థానిక ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని, వార్డులను అభివృద్ధి పథంలో నడిపేందుకు నిరంతరం కృషి చేస్తామన్నారు. కావున మీ అమూల్యమైన ఓటు వేసి తనను వార్డు సభ్యురాలిగా గెలిపించాలని ఓటర్లను వారు అభ్యర్థించారు.

## అమ్మాపూర్ గ్రామ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తా

- సర్పంచ్ అభ్యర్థి మద్యపాగ కృష్ణ.



**మొయినాబాద్,డిసెంబర్ 08 (నగర నిజం):** గ్రామంలో అభివృద్ధి చేసేందుక సర్పంచ్ గా గెలిపించాలని అమ్మాపూర్ సర్పంచ్ అభ్యర్థి మద్యపాగ కృష్ణ అన్నారు సోమవారము మండల పరిధిలోని అమ్మాపూర్ గ్రామంలో ఆయన యువకులు గ్రామస్తులతో కలిసి గ్రామ ప్రచారాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం ఎన్నుకుంటే గ్రామంలో అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో ఉంగరం గుర్తుకు ఓటు వేసి మద్యపాగ కృష్ణని గెలిపించాలని ఇంటింటికీ వెళ్లి విజ్ఞప్తి చేస్తున్నారు దీంతో గ్రామంలో ఎన్నికల ప్రచారం జోరు అందుకుంది ప్రజలే నా బలగం గ్రామ అభివృద్ధి నా లక్ష్యం అని పేర్కొన్నారు అమ్మపూర్ గ్రామంలో ప్రజలతో ఉంటూ గ్రామ అభివృద్ధిలో అందరి సహాయ సహకారాలు తీసుకుంటూ అభివృద్ధి చేస్తానని తెలిపారు గ్రామాన్ని ఆదర్శ అమ్మాపూర్ గ్రామంగా మండలంతో పాటు జిల్లాలో తీసుకొచ్చేందుకు తనవంతు సహజ శక్తుల కృషి చేస్తానని మద్యపాగ కృష్ణ అన్నారు ప్రజలు ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు కార్యక్రమంలో గ్రామస్తులు యువకులు, మహిళలు, పెద్దలు పాల్గొన్నారు.

## కత్తెర గుర్తుకు ఓటేసి గెలిపిద్దాం

- కుదిమల శ్రీకాంత్ గౌడ్, తరపున ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్,



**షాద్ నగర్, 8 డిసెంబర్ (నగర నిజం):** నందిగామ మండలంలోని తాళ్లగూడ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి కుదిమల శ్రీకాంత్ గౌడ్ తరపున ఇంటింటి ప్రచారం జోరుగా కొనసాగుతోంది. మాజీ ఉపసర్పంచ్ జంగయ్య సహకారంతో నిర్వహించిన ఈ ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడిన అంజయ్య యాదవ్ మాట్లాడుతూ గ్రామానికి సరైన నాయకత్వం అవసరమని, అభివృద్ధికి శ్రీకాంత్ గౌడ్ ను గెలిపించాలని కోరారు. గ్రామంలో పెండింగ్ లో ఉన్న సమస్యలు పరిష్కరించేందుకు కత్తెర గుర్తుకు ఓటేయాలని ప్రజలను పిలుపునిచ్చారు. గ్రామ అభివృద్ధి, తాగునీటి సమస్యలు, రోడ్లు, విద్యుత్, పంచాయతీ వ్యవస్థ బలోపేతంపై పనిచేస్తానని కుదిమల శ్రీకాంత్ గౌడ్ హామీ ఇచ్చారు. ఈ ప్రచారంలో పాల్గొన్న మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ ఈత గణేష్, షాద్నగర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి, గ్రామ పెద్దలు, యువత, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సుల్తాన్ పల్లి అభివృద్ధి కోసం బాల్ గుర్తుకు ఓటేయండి

- ఇంటింటికి తిరిగి బాల్ తో ఎన్నికల ప్రచారం నిర్వహించిన సర్పంచ్ అభ్యర్థి బాలరాజు గౌడ్



**రాజేంద్రనగర్,డిసెంబర్ 8 (నగరనిజం ప్రతినిధి):** సుల్తాన్ పల్లి గ్రామ సమగ్ర అభివృద్ధి కోసం బాల్ గుర్తుకు ఓటు వేసి తనను సర్పంచ్ గా గెలిపించాలని సర్పంచ్ అభ్యర్థి కాసుల బాలరాజు గౌడ్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. గ్రామ సమగ్ర అభివృద్ధి కోసం యువకుడికి అవకాశం ఇవ్వాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సుల్తాన్ పల్లి సర్పంచ్ అభ్యర్థి కాసుల బాలరాజ్ గౌడ్ సోమవారం రాత్రి గ్రామంలో సుడిగాలి పర్యటనతో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఎన్నికల గుర్తు బాల్ ను చేతిలో పట్టుకుని ఇల్లిల్లూ తిరిగిన బాలరాజు గౌడ్.... గ్రామ అభివృద్ధి కోసం సర్పంచ్ గా తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సర్పంచ్ గా తనకు అవకాశమిస్తే అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తానని బాలరాజు గౌడ్ ప్రజలకు భరోసా ఇచ్చారు. సుల్తాన్ పల్లి ప్రజలు మార్పు కోరుకుంటున్నారు అన్న ఆయన.... ఈసారి ప్రజలు సర్పంచ్ గా పట్టం కట్టడం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో మల్కారం సహకార బ్యాంక్ మాజీ చైర్మన్ కాసుల చంద్రశేఖర్ గౌడ్ తదితర గ్రామస్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం

**నగర నిజం, జవహర్ నగర్ డిసెంబర్ 08 :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయంతో ప్రజల వద్దకే ప్రజాపాలన చేరవేస్తున్న కార్యక్రమంలో భాగంగా పేదలను



ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి అందుబాటులో ఉంచిన విష యం తెలిసిందే. ఈ నేపథ్యంలో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధికి చెందిన పుట్ట కవితకు ఈ నిధి నుండి మంజూరైన 41 వేల రూపాయల చెక్కును అందజేశారు.గ్రేటర్ హైదరాబాద్ మున్సి పల్ కార్పొరేషన్ జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ సహకారంతో ఈ చెక్కును లబ్ధిదారురాలికి అందజేశారు. నిజంగా ఈ సాయం తమకు పెద్ద తోడ్పాటుగా ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు.ముఖ్యమంత్రి సహా య నిధి లాంటి పథకాలు పేదలకు ఆశాజ్యోతి లాంటివని మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ పేర్కొన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకుంటూ అవసరమైన వారికి ప్రభుత్వం అందిస్తున్న సాయం చేరేలా కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి భాస్కరరావు, సత్యనారాయణ, నారాయణ తో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మదనపల్లి అభివృద్ధి కోసం ఒక్క అవకాశం ఇవ్వండి – కృష్ణ మోని మౌనిక

# మదనపల్లిలో సర్పంచ్ అభ్యర్థి మౌనిక ఆంజనేయులు జోరుగా ఎన్నికల ప్రచారం



- **ఓటర్లకు బొట్టు పెట్టి ఓట్ల కోసం అభ్యర్థించిన మౌనిక**



**రాజేంద్రనగర్,డిసెంబర్ 8 (నగర నిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని మదనపల్లి గ్రామ సమగ్ర అభివృద్ధి కోసం సర్పంచ్ గా తనకు ఒక అవకాశం ఇవ్వాలని సర్పంచ్ అభ్యర్థి కృష్ణ మోని మౌనిక ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మహిళగా సర్పంచ్ పదవి కోసం తనను ఎన్నుకుంటే గ్రామా న్ని అన్ని రంగాల్లో ఆదర్శనీయంగా తీర్చిదిద్దుతానని ఆమె ప్రజలకు భరోసా ఇచ్చారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని మదనపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానం బీసీ మహిళలకు కేటాయించారు. ఈ నేపథ్యంలో సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న కృష్ణ మోని మౌనిక సోమవారం నాడు మదనపల్లి గ్రామంలో ఇంటింటికి తిరిగి ఓట్ల కోసం అభ్యర్థించారు. మహిళలకు బొట్టుపెట్టి తనకు ఓట్లు వేయాలని ప్రాధేయపడ్డారు. మదనపల్లి గ్రామపంచాయతీకి ఇప్పటివరకు ఎవరెవరికో అవకాశం ఇచ్చారు, ఈసారి సర్పంచ్ గా తనకు అవకాశం ఇచ్చి గెలిపించాలని కృష్ణ మోని మౌనిక ప్రజలను వేడుకున్నారు. సర్పంచ్ గా తనకు అవకాశం ఇస్తే ఐదేళ్లు ప్రజలకు సేవ చేస్తానని, ప్రజల నమ్మకాన్ని మమ్ము చేయకుండా గ్రామ అభివృద్ధి కోసం పాటుపడతానని భరోసా ఇచ్చారు. ఈ మేరకు ఈసారి ఎన్నికల్లో ఉంగరం గుర్తుకు ఓటు వేసి తనను సర్పంచ్ గా గెలిపించాలని ఆమె ప్రాధేయపడ్డారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో మదనపల్లి సర్పంచ్ అభ్యర్థి మౌనిక ఆంజనేయులు,గోనెల నవీన్ కుమార్,గోనెల నరసింహ ముదిరాజ్, కుమ్మరి వెంకటేష్, కృష్ణ మోని రాజేష్, కృష్ణ మోని వినోద్, గోపాల్,వడ్డే రవి,కట్ట వేణు,గోనెల సుజాత,చంద్రమణి, కట్ట అంజమ్మ, వారణాసి యాదమ్మ, కృష్ణ మోని రేణుక,అనిల్ కుమార్, కాళిదాస్, నానియా,శ్రీనివాస్, కుమ్మరి నరసింహ తదితర గ్రామస్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మదనపల్లి పాత తాండలో రెండు వార్డులు ఏకగ్రీవం







- **రెండు వార్డులను కైవసం చేసుకున్న కాంగ్రెస్ మద్దతు దారులు**
- **4వ వార్డులో జర్పుల జుమ్ము హెమియా,5వ వార్డులో నేనావత్ లాల్ సింగ్ ఏకగ్రీవంగా ఎన్నిక**
- **సభ్యులను అభినందించిన కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి వాంక్డావత్ నీలం మోహన్ నాయక్**

**రాజేంద్రనగర్,డిసెంబర్ 8 (నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని మదనపల్లి పాత తాండ లో రెండు వార్డులను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. ఈ మేరకు 4,5 వార్డుల్లో కాంగ్రెస్ మద్దతుదారులుగా పోటీ చేస్తున్న అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీంతో ఏకగ్రీవంగా వార్డు సభ్యులుగా ఎన్నికైన నెనావత్ లాల్ సింగ్, జర్పుల జుమ్మ హేమియా ను కాంగ్రెస్ పార్టీ మద్దతుదారు సర్పంచ్ అభ్యర్థి వాంక్డావత్ నీలం మోహన్ నాయక్ అభినందించారు. శంషాబాద్ మండలంలోని మదనపల్లి పాత తండా సర్పంచ్ స్థానాన్ని ఈసారి ఎస్టీ మహిళలకు కేటాయించారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత సిట్టింగ్ మాజీ వైస్ ఎంపీపీ వాంక్డావత్ నీలం మోహన్ నాయక్ సర్పంచ్ స్థానానికి కాంగ్రెస్ మద్దతుదారుగా బరిలో దిగారు. కాగా గ్రామపంచాయతీలోని ఎనిమిది వార్డుల్లో రెండు వార్డులు ఏకగ్రీవం అయ్యాయి. ఈ మేరకు వాంక్డావత్ నీలం మోహన్ నాయక్ ప్యానెల్ సభ్యులైన 4వ వాడు అభ్యర్థి జర్పుల జుమ్మ హేమియా,5వ వార్డులో నెనావత్ లాల్ సింగ్ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఐదవ వార్డు నుంచి ఏకగ్రీవంగా ఎంపికైన నెనావత్ లాల్ సింగ్ ను ఇప్పటికే ఉపసర్పంచ్ అభ్యర్థిగా ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఏకగ్రీవంగా వార్డు సభ్యులుగా ఎంపికైన లాల్ సింగ్, జుమ్మ హేమియా ను కాంగ్రెస్ నాయకురాలు, సర్పంచ్ అభ్యర్థి వాంక్డావత్ నీలం మోహన్ నాయక్ అభినందించారు.

# జవహర్ నగర్: రియల్ ఎస్టేట్ వ్యాపారి నడిరోడ్డుపై దారుణ హత్య









**నగర నిజం, జవహర్ నగర్, డిసెంబర్ 8:** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రాచకొండ కమిషనరేట్ కుషాయిగూడ పరిధిలోని జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ సాకేత్ కాలనీ ఫాస్టర్ బిలబాంగ్స్ స్కూల్ ముందు ఆదివారం ఉదయం దారుణ సంఘటన చోటుచేసుకుంది.స్థానిక రియల్ ఎస్టేట్ వ్యాపారి ఘంటా వెంకటరత్నం వయసు 50 ఏడాది తన కూతురిని స్కూల్ కు చేర్చి యాక్టివా పై వెళుతుండగా గుర్తు తెలియని దుండగులు కత్తులతో నరికి, రివాల్వర్ తో కాల్చి నడిరోడ్డుపైనే హత్య చేశారు.ఈ దారుణ ఘటన ఉదయం 7.30 గంటల సమయంలో జరగడంతో ప్రాంతంలో కలకలం రేగింది. వెంకటరత్నం అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. పోలీసులు ప్రాథమిక విచారణలో ఆర్థిక లావాదేవీ వివాదం కారణంగానే ఈ హత్య జరిగి ఉండొచ్చని భావిస్తున్నారు. గతంలో ధూల్పేట్ లో జరిగిన డబుల్ మర్డర్ కేసులో వెంకటరత్నం నిందితుడిగా ఉన్నట్టు, ఇతని పేరుతో రౌడీషీట్ కూడా ఉన్నట్టు సమాచారం. సమాచారం అందుకున్న జవహర్ నగర్, కుషాయిగూడ పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విగత జీవిగా పడి ఉన్న వెంకటరత్నం ను చూసి కుటుంబసభ్యులు బోరున విలపిస్తుండగా, స్థానికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు.

## కల్వకుర్తి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచి అభ్యర్థులను గెలిపే లక్ష్యంగా ప్రచారం

- **బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు -రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్**





**కల్వకుర్తి: నగర నిజం డిసెంబర్. 8(ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు)** కల్వకుర్తి నియోజకవర్గం స్థానిక ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచి అభ్యర్థులను గెలుపే లక్ష్యంగా సోమవారం నాడు వివిధ గ్రామాలలో ప్రచారం లో పాల్గొన్న తుర్కలపల్లి, వేపూరు, ఎల్లికట్ట ,మార్చాల, జిల్లెల్ల గ్రామాల సర్పంచి ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ తురకలపల్లి నాగమణి శేఖర్,గౌడ్, వేపూరు నాగరాజు, ఎల్లికట్ట సుమిత్ర భీమయ్యగౌడ్ ,మార్చాలా కృష్ణారెడ్డి, జిల్లెల్ల పాండు గౌడు, పంజుగుల చెన్నకేశవులు. కార్యకర్తలు ప్రజలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మాదాల రాజేష్ జన్మదినం సందర్భంగా యలమంచి ఉదయ్ కిరణ్ ట్రస్ట్ అన్నదాన కార్యక్రమం








**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 8 (నగర్ నిజాం ప్రతినిధి):** మాదాల రాజేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మియాపూర్ వివేకానంద ఆశ్రమం లో సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు."మానవ సేవే మాధవ సేవ" అనే సూర్తితో జరిగిన ఈ సేవా కార్యక్రమంలో అనాథ పిల్లలు, వృద్ధాశ్రమంలోని వృద్ధులకు భోజన వితరణ చేశారు. అనంతరం కేక్ కట్టింగ్ చేసి స్వీట్స్ పంపిణీ చేయడం ద్వారా పాల్గొన్నవారు ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భగా ట్రస్ట్ వ్యవస్థాపకుడు యలమంచి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ, సమాజంలోని నిరుపేదలు, వృద్ధులు, అనాథలకు సేవ చేయడం ట్రస్ట్ ప్రధాన ధ్యేయమని తెలిపారు. మానవతా విలువలను విస్తరించేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాదాల రాజేష్, వంశీ, గోకినేపల్లి రమేష్, ప్రవీణ్, రత్నచారి, వినోద్, సతీష్, సాయి నిఖిల్, వినయ్, భార్గవ్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# మూసాపేట్‌లో శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి 18వ మహా పడిపూజ







**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 8 (నగర్ నిజాం ప్రతినిధి):** శివశంకర్, నరసింహ ఆధ్వర్యంలో మూసాపేట్‌లో సోమవారం శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి 18వ మహా పడిపూజ ఘనంగా జరిగింది. భక్తి శ్రద్ధలతో జరిగిన ఈ పూజా కార్యక్రమానికి టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా బండి రమేష్ గారు నిర్వాహకులను అభినందిస్తూ, అయ్యప్ప భక్తుల ఐక్యత, శ్రద్ధలు సమాజంలో ఆధ్యాత్మిక విలువలను పెంపొందించడంలో కీలకమని పేర్కొన్నారు. భక్తులందరికీ అన్న సంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేయడంతో భక్తులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తూము వేణు, అశోక్, శంకర్ కొండల్ రెడ్డి, శీను తదితరులు పాల్గొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీస్సులు పొందారు.

# మదనపల్లి పాత తండాలో కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం





- వాంక్డావత్ నీలం మోహన్ నాయక్
- మదనపల్లి పాత తండాలో సర్పంచ్ అభ్యర్థి నీలం మోహన్ నాయక్ జోరుగా ఎన్నికల ప్రచారం
- తండావాసుల మద్దతు తమకే అంటున్న కాంగ్రెస్ మద్దతు దారు సర్పంచ్ అభ్యర్థి

**రాజేంద్రనగర్,డిసెంబర్ 8 (నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని మదనపల్లి పాత తండా లో ఈసారి గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరేస్తామని ఆ పార్టీ మద్దతుదారు సర్పంచ్ అభ్యర్థి వాంక్డావత్ నీలం మోహన్ నాయక్ ధీమా వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినందున తండావాసుల మద్దతు తమకే ఉంటుందని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని మదనపల్లి పాత తండాకు చెందిన కాంగ్రెస్ నాయకురాలు వాంక్డావత్ నీలం మోహన్ నాయక్ ప్రస్తుతం శంషాబాద్ మండల్ సిట్టింగ్ మాజీ వైస్ ఎంపీపీగా కొనసాగారు. అయితే ప్రస్తుతం మదనపల్లి పాత తండా సర్పంచ్ పదవి ఎస్టీ మహిళలకు రిజర్వ్ కావడంతో వాంక్డావత్ నీలం మోహన్ నాయక్ సర్పంచ్ పదవికి కాంగ్రెస్ మద్దతుదారుగా పోటీ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం నాడు నీలం మోహన్ నాయక్ తమ ప్యానెల్ అభ్యర్థులతో కలిసి తండాలో జోరుగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలుసుకున్న ఆమె..... ఈసారి ఎన్నికల్లో బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గ్రామ సర్పంచ్ గా తనకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. తనను సర్పంచ్ గా ఎందుకంటే ఐదేళ్లు తండా వాసులకు సేవ చేస్తానని భరోసా ఇచ్చారు. గతంలో శంషాబాద్ మండల్ మాజీ వైస్ ఎంపీపీ గా పనిచేసిన తాను రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో మదనపల్లి పాత తండా తో పాటు శంషాబాద్ మండల అభివ ృద్ధి కోసం తన వంతు క ృషి చేసినట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో ఈసారి గ్రామపంచాయతీ ఎన్నికల్లో తనను సర్పంచ్ గా ఆశీర్వదించాలని నీలం మోహన్ నాయక్ తండావాసులకు విజ్ఞప్తి చేశారు. తనను సర్పంచ్ గా గెలిపిస్తే మదనపల్లి పాత తండాలో మిగిలిపోయిన సీసీ రోడ్ల నిర్మాణం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ తోపాటు తండాలో స్కూల్ భవన నిర్మాణానికి క ృషి చేస్తానని నీలం మోహన్ నాయక్ తండావాసులకు హామీ ఇచ్చారు. సొంత డబ్బులతో తండా కోసం ముఖద్వారం నిర్మించినట్లు చెప్పారు. తాను గ్రామ సర్పంచ్ గా ఎన్నికైతే మదనపల్లి పాత తండా రూపురేఖలు మారుస్తానని నీలం మోహన్ నాయక్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఈసారి పంచాయతీ ఎన్నికల్లో మదనపల్లి పాత తండా వాసుల మద్దతు తనకే ఉంటుందని నీలం మోహన్ నాయక్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో మాజీ సర్పంచ్ వాంక్డావత్ రవీందర్ నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వాంక్డావత్ మోహన్ నాయక్,గ్రామ పంచాయతీలోని వివిధ వార్డులకు పోటీ చేస్తున్న అభ్యర్థులు నెనావత్ లాల్ సింగ్,వాంక్డావత్ జీవన్, కోడావత్ సక్రి, నేనావత్ పిక్లీ, వర్త్య కవిత, జురుపుల జుమ్మ, విస్లావత్ మారు, ముడావత్ చందర్, నెనావత్ గణేష్ (రాజు) తదితర తండావాసులు పాల్గొన్నారు.

## విపనగండ్ల మండలంలో పంచాయతీ ఎన్నికల్లో నేపథ్యంలో సోషల్ మీడియా పై తప్పుడు ఆరోపణలు చేస్తే ఎంతటి వారిపైనైనా చర్యలు తప్పు

- వీపనగండ్ల ఎస్సై కె రాణి



**వనపర్తి జిల్లా: నగర నిజం 8 (ప్రతినిధి ఎర్రమన్న బాలరాజు)**వీపనగండ్ల మండల పరిధిలోని గ్రామాల పెద్దలకు యువకులకు ప్రజానీకానికి తెలియచేయునది ఏమనగా ప్రస్తుతం గ్రామ పంచాయతీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎవరైనా సోషల్ మీడియా గ్రూపులలో ప్రజలను రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెట్టి ప్రజాశాంతికి భంగం కలిగించినచో అట్టి వ్యక్తులపై ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన ప్రక్రియలో భాగంగా చట్ట రీత్య తగు చర్యలు తప్పవు అని సోమవారం నాడు ఒక ప్రకటనలో తెలిపింది.

## వెంకటాపూర్ గ్రామ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తా..

- సర్పంచ్ అభ్యర్థి అర్చన అజయ్ రెడ్డి.



**మొయినాబాద్,08 డిసెంబర్ (నగర నిజం):** గ్రామంలో అభివృద్ధి చేసేందుక సర్పంచ్ గా గెలిపించాలని వెంకటాపూర్ సర్పంచ్ అభ్యర్థి అర్చన అజయ్ రెడ్డి అన్నారు సోమవారము మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో ఆమె యువకులు గ్రామస్తులతో కలిసి గ్రామ ప్రచారాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం విద్యావంతులను ఎన్నుకుంటే గ్రామంలో అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో కత్తెర గుర్తుకు ఓటు వేసి అర్చన అజయ్ రెడ్డిని గెలిపించాలని హెూటల్ రవద్దకు వెళ్లి విజ్ఞప్తి చేస్తున్నారు దీంతో గ్రామంలో ఎన్నికల ప్రచారం జోరు అందుకుంది ప్రజలే నా బలగం గ్రామ అభివృద్ధి నా లక్ష్యం అని పేర్కొన్నారు మొయినాబాద్ మండలానికి గ్రామంలో అన్ని విధాలుగా ప్రజలతో ఉంటూ గ్రామ అభివృద్ధిలో అందరి సహాయ సహకారాలు తీసుకుంటూ కృషి చేస్తానని తెలిపారు గామాన్ని ఆదర్శ వెంకటాపూర్ గ్రామంగా మండలంతో పాటు జిల్లాలో తీసుకొచ్చేందుకు తలనవంతుడు సహజ శక్తుల కృషి చేస్తానని అర్చన అజయ్ రెడ్డి అన్నారు ప్రజలు కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు కార్యక్రమంలో గ్రామస్తులు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రంగాపూర్‌లో జింకల స్వప్న శ్రీనివాస్ యాదవ్ గ్యాస్ పొయ్యి గుర్తుకు ప్రజల్లో విశేష స్పందన గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఉంగరం గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలి



**షాద్ నగర్, 8 డిసెంబర్ (నగర నిజం):** నందిగామ మండల పరిధిలోని రంగాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఉంగరం గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపిద్దాం గ్రామపంచాయతీ పరిధిలో 5వ వార్డు అభ్యర్థిగా పోటీ చేస్తున్న జింకల స్వప్న శ్రీనివాస్ యాదవ్, తరఫున ప్రచారం ముమ్మరంగా కొనసాగుతోంది. గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శిస్తూ ప్రజల మద్దతును కోరుతున్న ఆయనకు స్థానికులు సానుకూల స్పందన ఇస్తున్నారు.గ్రామాభివృద్ధి, శుద్ధి నీటి సదుపాయం, వీధి దీపాలు, రోడ్ల మరమ్మతులు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం వంటి పలు అంశాలను ప్రాధాన్యంగా తీసుకుంటానని జింకల స్వప్న శ్రీనివాస్ యాదవ్ ప్రచారంలో పేర్కొన్నారు. గతంలో గ్రామ అభివృద్ధి కోసం చేసిన సేవలను గుర్తుచేసుకుంటూ మరోసారి అవకాశం ఇవ్వాలని అనేక మంది గ్రామస్థులు అభిప్రాయపడ్డారు.డిసెంబర్ 11వ తేదీన జరగనున్న పోలింగ్‌లో జింకల స్వప్న శ్రీనివాస్ యాదవ్ గుర్తు గ్యాస్ పొయ్యి గుర్తుకు ఓటేసి భారీ

## పోలింగ్ కేంద్రాల వద్దఎన్నికల సిబ్బందికి సరైన వసతులుకల్పించాలి

- పిఆర్ టియు



**నాగర్ కర్నూల్ డిసెంబర్ 7 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం)** జిల్లావ్యాప్తంగా ఈనెల 11, 14 మరియు 17 తేదీల్లో మూడు విడతలుగా నిర్వహించే గ్రామపంచాయతీ ఎలక్షన్లో పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికల సిబ్బందికి సరైన వసతులు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ మరియు స్థానిక సంస్థల కలెక్టర్ కు పి ఆర్ టి యూ నాయకులు నాగర్ కర్నూల్ జిల్లా శాఖ తరపున విన్నవిస్తున్నాం జిల్లా అధికారులు జిల్లాలోని 20 మండలాల మండల పరిషత్ అధికారులకి ఎంపిడిఓ మరియు గ్రామ స్థాయిలో పంచాయతీ సెక్రటరీలకు తగిన సూచనలు ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నామని తెలిపారు. ఎన్నికల విధిలో పాల్గొనె మహిళా పోలింగ్ అధికారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన వసతులు అనగా పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల నిర్వహణకు కావలసిన టేబుల్స్ కుర్చీలు, కరెంటు వసతి, మంచినీటి వసతి, టాయిలెట్స్ మరియు బాత్రూం వసతి, మరియు భోజన వసతి ఉండే విధంగా సరైన ఆదేశాలు ఇవ్వాల్సిందిగాపి ఆర్ టి యూ ఎస్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మరియు గౌరవ అధ్యక్షులు దొడ్ల సత్యనారాయణ రెడ్డి, సభావాత్ బిచ్చ నాయక్, తుమ్మల సురేందర్ రెడ్డి అధికారులకు విన్నవించారు. వివిధ మండల కేంద్రాల్లో పోలింగ్ సిబ్బందికి ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమంలో కనీస వసతులు లేకుండా ఏర్పాటు చేయడం జరిగింది. కాబట్టి పోలింగ్ కేంద్రాల్లో కనీస వస్తువులు ఏర్పాటు చేయాల్సిందిగా సూచించారు. అదేవిధంగా గర్భిణీ స్త్రీలకి, చంటి పిల్లల తల్లులకు, దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న ఉపాధ్యాయులను ఎన్నికల విధుల నుంచి మినహాయించాలని విన్నవించడం జరిగింది.

## మిల్కా సిమ్ ఆర్మీ ట్రైనింగ్ అకాడమీ ఆధ్వర్యంలో ఎంపికైన ఆర్మీ జవాన్లకు ఘనంగా సన్మానించిన బాపన్ పల్లి మాజీ సర్పంచ్ గవినోళ్ల శ్రీనన్న



**నారాయణపేట జిల్లా: నగర నిజం డిసెంబర్ 8 (ప్రతినిధి ఎర్రమన్న బాలరాజు)**బాపన్ పల్లి లో సోమవారం నాడు ఏర్పాటు చేసిన మిల్క సింగ్ ఆర్మీ ట్రైనింగ్ అకాడమీ ఆధ్వర్యంలో అగ్నివిర్ కు ఎంపిక అయినా భారత ఆర్మీ జవాన్ లను సన్మానం చేసిన బాప న్ పల్లి సర్పంచ్ గవినోళ్ల శీనన్న, ఈ కార్యక్రమం లో అయ్యార్పల్లి రాఘవేంద్ర రెడ్డి, పీ ఈ టీ రమణ, వార్డు మెంబెర్స్ మెట్టు నర్సింహా, దేవేందర్, నాగయ్య స్వామి పాల్గొన్నారు, ఈ సందర్భంగా శీనన్న మాట్లాడుతూ ప్రతి సంవత్సరము లాగే ఈ సంవత్సరము కూడా బాప న్ పల్లి లో ఏర్పాటు చేసిన ఈ ఆర్మీ అకాడమీ నుండి 60 మంది ఎంపిక కావడం సంతోషం, ఈ అకాడమీ బాధ్యులు కావాలి మహేష్ ను మనసూర్తిగా అభినందనలు తెలిపినరు గవినోళ్ల శీనన్న, అకాడమీ కీ వెన్నంటి ఉన్న గవి నో ళ్ల ఉదయ్ కీ కూడా అభినందనలు తెలిపారు, ఈ సందర్భంగా రాఘవేంద్ర రెడ్డి కూడా అకాడమీ కీ వెన్నంటే ఉండి సహాయం చేసినందుకు ధన్యవాదములు తెలిపారు ఈ సంవత్సరము కూడా ఈ బాప న్ పల్లి లో ఏర్పాటు చేసిన అకాడమీ ద్వారా జిల్లా వ్యాప్తంగా యువత కీ శిక్షణ యిచ్చే విధంగా ఏర్పాటు చెయ్యాలి అని అకాడమీ బాధ్యులకు సూచించారు దానికి అయ్యే ఖర్చు కూడా భరిస్తా అని చెప్పారు బాప న్ పల్లి లో ఇంతవరకు 12 మంది ఆర్మీ కీ ఎన్నిక కావడం సంతోషం అన్నారు.. ఆర్మీ కీ సెలక్ట్ అయినా అందరికి శుభాకాంక్షలు తెలిపారు, వారికీ సన్మానం చేసి దేశ సేవకు ముందుకు రావడం సంతోషం గవినోళ్ల శీనన్న అన్నారు.

## ఎంఎల్‌ఏ అనుచరుల అక్రమ నిర్మాణాలకు డీసీ వత్తాసు





- ఆకుల సతీష్, జైశంకర్ గౌడ్ బృందం ధర్నా

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 8 (నగర్ నిజాం ప్రతినిధి):** కైసర్‌నగర్-గండి మైసమ్మ రోడ్డుపై ఎమ్మెల్యే అనుచరులు రహదారి పక్కనున్న భూభాగాన్ని ఆక్రమించి మద్యం దుకాణం కోసం 12 అక్రమ గుడిసెలు నిర్మించినా, అధికారులు కళ్ళు మూసుకున్నారని ఆకుల సతీష్, నల్ల జైశంకర్ గౌడ్ నాయకత్వంలో కాంగ్రెస్ కార్యకర్తలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం గాజులరామారం సర్కిల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, ఉప కమిషనర్ మల్లా రెడ్డి, పట్టణ ప్రణాళిక అధికారుల నిర్లక్ష్యాన్ని ఖండిస్తూ గేటుకు వినతిపత్రం కట్టి నిరసన తెలిపారు. నాయకులు మాట్లాడుతూ ఆక్సిజన్ హెూమ్స్ అపార్ట్‌మెంట్ పరిసరాల్లో 60 అడుగుల రహదారి, 30 అడుగుల కాలిబాట, 60 అడుగుల బఫర్‌జోన్, 10 మీటర్ల వెనుకకు విడిచిపెట్టవలసిన స్థలాన్ని కూడా ఆక్రమించి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ అనుచరులు భారీ గుడిసెలు నిర్మించారని తెలిపారు. వాటిలో ఒకదాంట్లో అనుమతులు లేకుండా మద్యం దుకాణం ఏర్పాటు చేసినా అధికారులు కనుగొన్నప్పటికీ చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు.మద్యం దుకాణానికి వాహన నిలిపే స్థలం లేకపోవడంతో రోడ్డుపైనే వాహనాలు నిలిపి ట్రాఫిక్ సమస్యలు, ప్రమాదాలకు అవకాశం ఏర్పడుతోందని పేర్కొన్నారు. అంతేకాదు, అనుమతులు లేని గుడిసెలకు కూడా ఇంటి నెంబర్ 02-072/350/1/B కేటాయించడం మున్సిపల్ అవినీతి పరాకాష‘గా పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ కుత్బుల్లాపూర్ పరిధిలో మాత్రం బీఆర్ఎస్ అనుచరుల మాటే చెల్లుతోందని, అధికారులు వారికే వత్తాసు ఇస్తున్నారని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల కోసం వచ్చిన ప్రభుత్వం అధికార దుర్వినియోగం చేస్తోందని మండిపడ్డారు.

### ముఖ్య డిమాండ్లు:

1. అక్రమంగా నిర్మించిన 12 గుడిసెలను వెంటనే కూల్చివేయాలి.
2. ఉప కమిషనర్ మల్లా రెడ్డి, పట్టణ ప్రణాళిక అధికారులపై విచారణ జరపాలి.
3. రహదారి, కాలిబాట, బఫర్‌జోన్ ఆక్రమించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.
4. అక్రమంగా ఏర్పాటు చేసిన మద్యం దుకాణాన్ని వెంటనే తొలగించాలి.

### విజ్ఞప్తి:

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దిద్దిళ్ల శ్రీధర్ బాబు తక్షణం జోక్యం చేసుకుని గాజులరామారం ఉప కమిషనర్‌పై విచారణ ఆదేశించి సస్పెండ్ చేయాలని కోరారు.

### హెచ్చరిక:

అధికారులు చర్యలు తీసుకోకపోతే హైద్రాబాద్ కమిషనర్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకునే వరకు తమ పోరాటం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమలేశ్వరి, కంది శ్రీరాములు, పులి బలరాం, భీమ్ రాజ్, యువజన కాంగ్రెస్ శ్యామ్, దేవర రమేష్, మణికంఠ, అరుణ్ రావు, ఈశ్వర్ రెడ్డి, చందు, లానా, మారి గణేష్, వేముల రమేష్, కీర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



నగరనిజం

## చెర్వుమదారం పంచాయతీ పీఠం కాంగ్రెస్ పార్టీదే

- సర్పంచ్ అభ్యర్థి ఎడవల్లి శ్రీను



**ఖమ్మం,(నగర నిజం బ్యూరో) డిసెంబర్ 8,** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తారని నేలకోండపల్లి మండలంలోని చెర్వుమదారం గ్రామ పంచాయతీ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి ఎడవల్లి శ్రీను తెలిపారు.సోమావారం ఆయన పార్టీ శ్రేణులు,మద్దతుదారులతో కలిసి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు,పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి వెన్నుదన్నుగా నిలిచారన్నారు.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో ఆరు గ్యారంటీల అమలు,ఉచిత విద్యుత్,సన్నబియ్యం,కల్యాణ లక్ష్మి,వరి మద్దతు ధర,బోనస్,రుణ మాఫీ,మహిళలకు వడ్డీలేని రుణాలు వంటి పథకాలు అమలుతో ప్రజలు సంతోషంగా ఉన్నారని చెప్పారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టనున్నారని ధీమా వ్యక్తం వ్యక్తం చేశారు.గ్రామంలోని 12 వార్డులతో కలిపి మొత్తం 4029 మంది ఓటర్లు ఉన్నారని,ప్రతి వార్డులో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని చెప్పారు.సర్పంచ్ గా గెలిచిన వెంటనే గ్రామంలో త్రాగు నీటి సౌకర్యం,సీసీ రోడ్లు,సైడ్ డ్రెయినేజీ,అంతర్గత రోడ్ల నిర్మాణం చేపడుతానని,వీధి దీపాలు ఏర్పాటు చేసి గ్రామాన్ని స్వఛ్ఛ పరిశుభ్రతగా తీర్చి దిద్దుతానని హామీ ఇచ్చారు.జిల్లా కాంగ్రెస్ నాయకులు వెన్నుపూస సీతరాములు, నేల్లూరి భద్రయ్య, కోడాలి గోవిందరావు, వి నాగేశ్వరరావు,బి లక్ష్మీనారాయణ, సూరెపల్లి రవి, నంది గామ రవి, ఎడవెల్లి సైదులు, నందిగామ సత్యం, యకదనం నాగేశ్వరావు, ఆశీస్సులతో సర్పంచ్ గా గెలవడం ఖాయమన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


## ఫోటోగ్రాఫర్ నవీన్ ( డి ఓ పి): జాతీయ గోల్డ్ మెడల్!






**ఖమ్మం: (నగర నిజం బ్యూరో) డిసెంబర్ 8,** ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం, ఆచార్లగూడెం గ్రామంకి చెందిన నవీన్(డిఓపి) జాతీయ స్థాయి ఫోటోగ్రఫీ పోటీల్లో గోల్డ్ మెడల్ దక్కింది. మొదటి నేషనల్ లెవెల్ ఫోటోగ్రఫీ నిర్వహించిన తెలుగు ఆర్ట్ ఫోటోగ్రాఫి మరియు వివిడ్ ఫోటోగ్రఫీ సొసైటీ ఆధ్వర్యంలో రెండురోజులు జరిగిన ఫోటోగ్రఫీ వర్క్ షాప్ గాంధారి జీవన విధానా శైలి మీద "మదర్ అండ్ చైల్డ్ " ఛాయాచిత్రం తీసిన ఫోటోకు ప్రముఖ ఫోటోగ్రాఫర్ శ్రీ నవీన్ (డిఓపి) జాతీయస్థాయి మొదటి బహుమతి, మేమిటో, గోల్డ్ మెడల్, సాధించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, ఒరిస్సా సహా పలు రాష్ట్రాలకు చెందిన 60 మందికి పైగా ఫోటోగ్రాఫర్లు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఇందులో దిగ్గజ ఫొటోగ్రాఫర్లతో పోటీ పడిన నవీన్ ( డి ఓ పి) బహుమతి లభించడం విశేషం, గతంలోనూ జాతీయస్థాయి పోటీల్లో నవీన్ నగదు పురస్కారాలు గెలుచుకున్నారు. జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్ బహుమతి రావడం పట్ల జిల్లాకు చెందిన ఫొటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలుపుతున్నారు.

# పెద్దతూప్రలో కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం





- బొద్దం యాదమ్మ అంజయ్య
- శంషాబాద్ (మం) పెద్దతూప్ర లో కాంగ్రెస్ మద్దతుదారు సర్పంచ్ అభ్యర్థి బొద్దం యాదమ్మ అంజయ్య సుడిగాలి ప్రచారం
- ప్రచారానికి భారీగా తరలివచ్చిన జనం

**రాజేంద్రనగర్,డిసెంబర్ 8 (నగరనిజం ప్రతినిధి):** ఈసారి గ్రామపంచాయతీ ఎన్నికల్లో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని పెద్దతూప్రలో ఘనవిజయం సాధించి కాంగ్రెస్ జెండాను ఎగరేస్తామని ఆ పార్టీ మద్దతుదారు సర్పంచ్ అభ్యర్థి బొద్దం యాదమ్మ అంజయ్య ధీమా వ్యక్తం చేశారు. పెద్దతూప్రలో కొత్తవారికి అవకాశం ఇవ్వాలని ప్రజలు భావిస్తున్నారని, ఆ విధంగా డిసెంబర్ 11వ తేదీన ప్రజలు తీర్పు ఇవ్వబోతున్నారని యాదమ్మ అంజయ్య అభిప్రాయ పడ్డారు. శంషాబాద్ మండలంలోని పెద్దతూప్ర గ్రామపంచాయతీ సర్పంచ్ పదవి ఈసారి బీసీ మహిళలకు రిజర్వ్ అయింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నాయకుడు బొద్దం అంజయ్య తన సతీమణి బొద్దం యాదమ్మ ను ఎన్నికల బరిలో నిలిపారు. ఈ నేపథ్యంలో ప్రచారానికి మరో ఒక్కరోజు మాత్రమే మిగిలి ఉండడంతో కాంగ్రెస్ నేతలు ప్రచారాన్ని ఉధ ృతం చేశారు. ఈ మేరకు సర్పంచ్ అభ్యర్థి బొద్దం యాదమ్మ అంజయ్య గ్రామంలో విస్త ృతంగా పర్యటించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారానికి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఈ సందరరేగా మాట్లాడిన సర్పంచ్ అభ్యర్థి బొద్దం యాదమ్మ అంజయ్య.... పెద్ద తూప్ర లో ఈసారి కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పెద్దతూప్ర లో ఇప్పటివరకు ఒకే పార్టీకి అధికారం కట్టబెడుతూ వస్తున్న ప్రజలు ఈసారి మార్పు కోరుకుంటున్నారని ఆమె అభిప్రాయ పడ్డారు. ప్రజలు కచ్చితంగా ప్రజా ప్రభుత్వానికి అండగా నిలిచి తనను సర్పంచ్ గా గెలిపిస్తారని బొద్దం యాదమ్మ అంజయ్య విశ్వాసం వ్యక్తం చేశారు. తనను సర్పంచ్ గా గెలిపిస్తే రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహాయ సహకారాలతో పెద్దతూప్ర గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివ ృద్ధి చేస్తానని ప్రజలకు భరోసా ఇచ్చారు. ప్రధానంగా పెద్దతూప్ర లోని పలు బస్తీల్లో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ పరిస్థితి అద్వానంగా తయారైందని వాపోయారు. ప్రజలు తనకు సర్పంచ్ గా అవకాశం ఇచ్చి గెలిపిస్తే గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పన కోసం చిత్తశుద్ధితో క ృషి చేస్తానని బొద్దం యాదమ్మ అంజయ్య ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో డిసెంబర్ 11వ తేదీన జరగనున్న పంచాయతీ ఎన్నికల్లో మహిళల హ్యాండ్ పర్స్ గుర్తుకు ఓటు వేసి తనను సర్పంచ్ గా గెలిపించాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేతలు షెగు జగదాంబ అశోక్ (మాజీ ఎంపీటీసీ), బొద్దం అంజయ్య,దిద్యాల అశోక్, తెల్ల మల్ల యాదయ్య, కట్కూరి క ృష?య్య గౌడ్, పెద్దాపురం నరసింహ గౌడ్ తదితర పార్టీ నేతలు కార్యకర్తలతో పాటు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అభివృద్ధి కోసం మరోసారి అవకాశం ఇవ్వండి





- చిటికెల పద్మమ్మ వెంకటయ్య
- పెద్దతూప్ర లో జోరుగా బీజేపీ మద్దతుదారు సర్పంచ్ అభ్యర్థి చిటికెల పద్మమ్మ వెంకటయ్య ఎన్నికల ప్రచారం
- బ్యాట్ గుర్తుపై ఓటు వేసి సర్పంచ్ గా గెలిపించాలని విజ్ఞప్తి

రాజేంద్రనగర్,డిసెంబర్ 8 (నగరనిజం ప్రతినిధి): రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని పెద్దతూప్ర గ్రామ సమగ్ర అభివృద్ధి కోసం మరోసారి సర్పంచ్ గా అవకాశం ఇవ్వాలని మాజీ సర్పంచ్, బీజేపీ శంషాబాద్ మండల్ మాజీ అధ్యక్షుడు చిటికెల వెంకటయ్య ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గడిచిన ఐదేళ్లు సర్పంచ్ గా పెద్దతూప్ర లో ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించడానికి నిర్విరామంగా కృషి చేసినట్లు చెప్పుకోచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం నాడు పెద్దతూప్ర గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి, తన సతీమణి చిటికెల పద్మమ్మతో కలిసి ఇంటింటికీ వెళ్లి జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు చిటికెల వెంకటయ్య. ఈ సందర్భంగా మాట్లాడిన చిటికెల వెంకటయ్య..... ప్రజలు విజ్ఞతతో ఆలోచించి మరోసారి భారతీయ జనతా పార్టీకి పట్టం కట్టాలని విజ్ఞప్తి చేశారు. మొదటి నుండి మొదట ప్రజలు భారతీయ జనతా పార్టీకి అండగా ఉంటారన్న ఆయన....భారతీయ జనతా పార్టీని ఆదరిస్తున్న ప్రజలకు ఆయన కృతజ్ఞతలు చెప్పారు. సర్పంచ్ పదవి ఈసారి మహిళలకు రిజర్వ్ అయినందున తన సతీమణి చిటికెల పద్మమ్మ ను ఈసారి సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని మరింతగా అభివృద్ధి చేస్తానని చిటికెల వెంకటయ్య ప్రజలకు హామీ ఇచ్చారు.

## 'యూరప్ కంటే మనం చాలా నయం'

**హైదరాబాద్,పీపుల్స్ డైరీ:**–భారతీయ రైల్వేల సమయపాలన (పంచువాలిటీ) 80 శాతానికి పెరిగిందని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఇటీవల పార్లమెంట్‌లో ప్రకటించారు. ఇది అనేక యూరోపియన్ దేశాల కంటే మెరుగ్గా ఉందన్నారు. మెరుగైన నిర్వహణ పద్ధతులు, క్రమబద్ధమైన కార్యాచరణ నవీకరణలే ఈ ప్రగతికి కారణమని చెప్పారు. ప్రశ్నోత్తరాల సమయంలో సమాధానమిస్తూ మంత్రి మాట్లాడుతూ.. దేశంలోని అనేక రైల్వే డివిజన్లు ఇప్పటికే 90 శాతం సమయపాలన మార్కును దాటాయని తెలిపారు. ఇటీవలి సంవత్సరాల్లో రైల్వే శాఖ అమలు చేసిన నిర్వహణ పద్ధతులు, క్రమబద్ధమైన కార్యాచరణల ప్రభావమే ఈ విజయానికి ప్రధాన కారణమని హైలైట్ చేశారు. 'రైల్వేల మొత్తం సమయపాలన 80 శాతానికి చేరుకుంది. ఇది ఒక ముఖ్యమైన విజయం. 70 రైల్వే డివిజన్లలో సమయపాలన 90 శాతానికి పైగా ఉంది. అనేక యూరోపియన్ దేశాల కంటే భారతీయ రైల్వేలు సమయపాలనలో మెరుగ్గా ఉన్నాయి'.

# మదనపల్లిని మండలంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతా



- పండల రుత్విక సాయి బాబా గౌడ్
- బీజేపీ మద్దతు దారు సర్పంచ్ గా యువతకు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి
- చిన్న వయసులో సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న పండల రుత్విక సాయి బాబా గౌడ్

**రాజేంద్రనగర్,డిసెంబర్ 8 (నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని మదనపల్లి గ్రామ సర్పంచ్ గా తనను గెలిపిస్తే మదనపల్లి గ్రామాన్ని శంషాబాద్ మండలం లోనే ఆదర్శనీయ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతానని సర్పంచ్ అభ్యర్థి రుత్విక సాయి బాబా గౌడ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మదనపల్లి ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ఆమె అభిప్రాయపడ్డారు. మరోవైపు చిన్న వయసులో సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్నారు రుత్విక సాయి బాబా గౌడ్. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని మదనపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ స్థానం ఈసారి బీసీ మహిళలకు కేటాయించారు. ఈ నేపథ్యంలో భారతీయ జనతా పార్టీకి చెందిన యువ నేత పండల సాయిబాబా గౌడ్ తన సతీమణి రుత్విక ను ఎన్నికల బరిలో దింపారు. సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న అభ్యర్థుల్లో రిత్విక అతి చిన్న వయస్కురాలు. ఇంటర్మీడియట్ చదివిన రుత్విక .... భర్త సాయిబాబా గౌడ్ ప్రోత్సాహంతో రాజకీయాల్లో అడుగుపెట్టారు. ఈ నేపథ్యంలో సోమవారం నాడు ఆమె తన భర్తతోపాటు గ్రామస్తులతో కలిసి మదనపల్లిలో గడప గడపకూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి బొట్టు పెట్టి ఓట్ల కోసం అభ్యర్థించారు. ఈ సందరరేగా మాట్లాడిన సర్పంచ్ అభ్యర్థి పండాల రుత్విక సాయి బాబా గౌడ్..... మదనపల్లి సమగ్ర అభివ ృద్ధి కోసం సర్పంచ్ గా తనకు ఒక అవకాశం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సర్పంచ్ పదవికి తనను ఎన్నుకుంటే మదనపల్లి గ్రామాన్ని శంషాబాద్ మండలంలోనే ఆదర్శనీయ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతానని ప్రజలకు భరోసా ఇచ్చారు. మదనపల్లి గ్రామంలో మౌలిక సదుపాయాలు కొరబడ్డాయని ఆమె వాపోయారు. ఈ నేపథ్యంలో మార్పు కోరుకుంటున్న మదనపల్లి ప్రజలు.సర్పంచ్ పదవికి తనకు ఓటు వేసి గెలిపిస్తారని పండాల రుత్విక సాయి బాబా గౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు. తాను సర్పంచ్ గా ఎన్నికైతే మదనపల్లి గ్రామంలో ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాల కల్పనతో పాటు గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శనీయంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఈ మేరకు కత్తెర గుర్తుకు ఓటు వేసి తనను గ్రామ సర్పంచిగా ఎన్నుకోవడం ద్వారా ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని కల్పించాలని పండాల రుత్విక సాయి బాబా గౌడ్ మదనపల్లి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



# బీఆర్ఎస్ పార్టీ కోసం నిబద్ధతతో పని చేశా

- మాపై చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవం
- యాచారం మాజీ జెడ్పీటీసీ చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య
- కక్ష సాధింపు చర్యగా పార్టీ నుండి సస్పెండ్
- మాపై దళితులమన్న చిన్నచూపు తగదు



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 8 ( నగరనిజం ) :** యాచారం మండలంలో బీఆర్ఎస్ పార్టీ కోసం నిబద్ధతతో పనిచేశామని, ఎప్పుడు పార్టీ గీత దాటలేదని యాచారం మాజీ జెడ్పిటిసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య అన్నారు. బీఆర్ఎస్ పార్టీ నుండి తనను సస్పెండ్ చేయడంపై సోమవారం యాచారం మండల కేంద్రంలో ఆమె విలేకరులతో మాట్లాడారు... యాచారం మండల పార్టీ అధ్యక్షులు కర్నాటి రమేష్ గౌడ్ మాపై కక్ష సాధింపు చర్యగా పార్టీ నుండి సస్పెండ్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలో చేరినప్పటి నుండి పార్టీ అభివృద్ధి కోసం పనిచేశామని, పార్టీ జెండాను భుజాన వేసుకొని కార్యకర్తలతో మమేకమై బలోపేతానికి కృషి చేశామని అన్నారు. మాల్ గ్రామంలో ప్రత్యర్థులకు మద్దతిస్తున్నట్లు తమపై కావాలని లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. సర్పంచ్ ఎన్నికల్లో గ్రామాల్లో పట్టున్న నేతలకే రిజర్వేషన్ల ప్రకారం నిలబడ్డ వారికి ఇతర పార్టీలో సహకారం మద్దతు ఇస్తున్నాయని చెప్పారు. అయితే తాము గీత దాటి ఎప్పుడు ప్రత్యర్థులకు మద్దతు తెలుపలేదని కావాలని తమపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. దళితులమనే తమను పార్టీ నుండి ఎలాగైనా తొలగించాలని, పార్టీలో తమకు లభిస్తున్న ఆదరణను ఓర్వలేకనే సస్పెండ్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ విషయాన్ని పార్టీ నియోజకవర్గ జిల్లా నాయకత్వం పరిగణలోకి తీసుకోవాలని అతనిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు. పార్టీ నుండి తమను సస్పెండ్ చేయడంతో చేతికున్న సంకెళ్లు తెగిపోయాయని తమ భవిష్యత్తు ప్రణాళిక త్వరలోనే వెల్లడిస్తామని వారు తెలిపారు.

## రాయికల్ పట్టణంలో ప్రాథమిక పాఠశాలను సందర్శించిన జగిత్యాల డీ ఈ ఓ కే. రాము



**రాయికల్ డిసెంబర్ 08 (నగర నిజం)** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో సోమవారం ప్రాథమిక పాఠశాలను జగిత్యాల డి ఈ ఓ కే . రాము సందర్శించారు. ఈ సందర్భంగా పిల్లల అభ్యసన నైపుణ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎఫ్ ఎల్ ఎన్ (తొలిమెట్టు) కార్యక్రమాన్ని అమలు పరుస్తున్న ఉపాధ్యాయులను ప్రశంసించారు. పిల్లలు కనీస భాషా నైపుణ్యాలు, గణిత సామర్థ్యాలు పెంపొందించడానికి దిశా నిర్దేశం చేశారు. పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు మండలోజు రవీందర్, ఉపాధ్యాయులు పుర్రె శ్రీనివాస్, వేల్పుల గంగారాజం , మచ్చ స్వరూప, సి ఆర్ పి రవీందర్ లు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE